# పల్లెలు అప్పుడెట్లుండె.. సీఎం కేసీఆర్ పాలనలో ఎట్లున్నయ్..!

- దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలోనే
- అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు
- రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదు
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



చింతలపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బిల్యానాయక్

మాల్, నవంబర్17: తెలంగాణ రాష్ట్రం రాక ముందు పల్లెలు, గ్రామాలు, తండాలు ఎట్లుండే.. సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో ఎట్లున్నయ్.. ప్రజలు గమనించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని గొడకొండ్ల, మాల్, పోలేపల్లిరాంనగర్, బోడిమిది తండా, ఎర్రమట్టి తండా, మదనాపురం, గొల్లపల్లి, కుర్మేడ్, చారలిశేరిపల్లి, ఉమ్మాపురం, గొల్లపల్లి, తక్కళ్లపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాట్లాడే అవకాశం లేదని అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు బీజేపీ కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు ముడు గంటలు చాలు అంటున్న కాంగ్రెస్ పాలన కావాల్నా... నిరంతరం ఉచిత విద్యుత్ అందిస్తున్న బీఆర్ఎస్ పాలన కావాల్నా అని ప్రజలను ప్రశ్నించారు. ఓటర్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణలో మాత్రమే కొనసాగుతున్నాయని చెప్పారు. అభివృద్ధిని చూసి ఏం మాట్లాడాలో తెలియక రేవంత్ రెడ్డికి పిచ్చెక్కిపోతుందని, ఆయన మాటలను ప్రజలను నమ్మవద్దని అన్నారు. నియోజకవర్గంలోనే పెద్దఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు అందించిన గ్రామం గొడకొండ్ల గ్రామంలోని మాల్‌కు అని గుర్తుచేశారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే రైతుబంధు రూ.10వేల నుంచి 16 వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. మరో సారి అవకాశం ఇస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని ఆయన కోరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రచారంలో భాగంగా వీటీ నగర్, పాలేంతండాలోంచి కాంగ్రెస్ పార్టీల నుంచి సుమారు 100మంది నాయకులు బీఆర్ఎస్‌లోకి చేరారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రమేష్ నాయక్, కంకణాల వెంకట్‌రెడ్డి, కిషన్‌నాయక్, బిల్యానాయక్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి

## మూడో సారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం: గుత్తా అమిత్‌రెడ్డి

కొండమల్లేపల్లి: రాష్ట్రంలో మూడో సారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి బాటలు వేస్తాయని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటుతో పాటు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళిత బంధు, మిషన్ భగీరథ పథకాలతో తెలంగాణ దేశానికే గర్వకారణంగా నిలించిందని తెలిపారు. మూడో సారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ప్రకటించిన విధంగా మ్యానిఫెస్టోను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఇతర పార్టీల ప్రలోభాలకు గురికావద్దని ఓటర్లను కోరారు. అంతకుముందు ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. బీఆర్ఎస్ నాయకులు కేసాని లింగారెడ్డి, మారం రవీందర్‌రెడ్డి, పస్నూరి యుగేందర్‌రెడ్డి, ఎలిమినేటి సాయి, రమావత్ తులసీరాం, బావండ్ల దుర్గయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

దేవరకొండ : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 13 రోజుల పాటు ప్రజాక్షేత్రంలో సైనికుల్లా పనిచేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 13 వార్డులో 100 కుటుంబాలు, బీజేపీ పట్టణ యువమోర్చ అధ్యక్షుడు పొలగొని గణేశ్‌తో పాటు 300 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలు, మ్యానిఫెస్టోను ప్రతి ఒక్కరికి వివరించే బాధ్యత కార్యకర్తలపై ఉందని అన్నారు. సీఎం కేసీఆర్ హామీలను అమలు పర్చి అభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. ఈ పందేండ్లల్లో సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేశారని ఆయన చెప్పారు. అభివృద్ధి పరుగులు ఆగకుండా ఉండాలంటే మళ్లీ కారు గుర్తుకు ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారెంటీలు మాటలకే పరిమితమని ఆయన ఎద్దేవా చేశారు. రైతు బీమా తరహాలో తెల్ల రేషన్ కార్డు వున్న లబ్దిదారులకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రూ. 5లక్షలు బీమాను వర్తింప చేస్తారని అన్నారు. తెల్ల రేషన్ కార్డు వున్న లబ్దిదారులకు సన్నబియ్యం అందించనున్నట్లు ఆయన చెప్పారు. మూడో సారి సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే ఈ పథకాలు అమలు అవుతాయని భరోసా ఇచ్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో వెళ్లాలంటే మళ్లీ కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు. బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు నేనావత్ కిషన్ నాయక్, రమావత్ రమేష్‌నాయక్, నీల రవికుమార్, పల్లేపు అశోక్, మురళి, తౌఫిక్ వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ ఉన్నారు.

### కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి..

గుడిపల్లి: కోదండాపురానికి చెంది కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇంద్రకంటి నాగేశ్, సొనగంటి శేఖరాచారి కుటుంబాలు శుక్రవారం దేవరకొండ మాజి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలుయాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్‌లోకి చేరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ఇన్ఫ్రా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, సర్పంచ్ మైనం రాణివెంకటయ్య, ఉపసర్పంచ్ ముచ్చర్ల సత్యనారాయణ, మండాది మల్లయ్య, బుర్రి కృష్ణయ్య, ఇంద్రకంటి సురేష్, ఈర్ల సత్యనారాయణ, మైనం కొండలు, మైనం శ్రీనివాసులు, చెన్నబోయిన కొండల్, నిరసన మెట్ల ఎల్లయ్య, పోలే పరమేశ్, పోలె అజయ్, గొర్ల నాగేశ్, లచ్చయ్య, బెజవాడ కొండయ్య, మహేశ్, శివ, కృష్ణయ్య, ముత్యాలు పాల్గొన్నారు.



చింతలపల్లిలో ఎన్నికల ప్రచారానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజలు



దేవరకొండలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



దేవరకొండలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్

# మళ్లీ కేసీఆరే సీఎం కావాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 17: మళ్లీ కేసీఆరే సీఎం కావాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 13వ వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మహిళకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారం చేపట్టారు. దేవరకొండ మున్సిపాల్టీలో అన్నిరంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ, కారు గుర్తుకు ఓటేయాలని ఆమె కోరారు. మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన కృష్ణా జలాలను అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని అన్నారు. ప్రజలు పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని తెలిపారు. మూడో సారి కేసీఆర్ సీఎం కాగానే మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం పేరుతో రూ.3వేలు, గ్యాస్ సిలెండర్ రూ.400కే అందించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కారు గుర్తుకు ఓటేసి నాలుగో సారి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతావత్ బాలునాయక్, నీల రవికుమార్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చేరిపల్లి జయలక్ష్మి, పొట్ట మధు, యాదమ్మ, బాబ, జమిర్, తౌఫిక్, ఇలియాస్, అశోక్ మహిళలు తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి పుట్‌బాల్ పోటీలకు గురుకుల విద్యార్థులు

దేవరకొండరూరల్, నవంబర్17: మండలంలోని కొండభీమనపల్లిలో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సాధిక్ అలీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అండర్ 14కు రమావత్ అరుణ్, కె.యశ్వంత్, వి.చరణ్‌లు, అండర్ 17కు అఓయ్‌కృష్ణ ఎంపికయ్యారని చెప్పారు. ఈనెల 15వ తేదీన నడిగూడెం స్టేడియంలో రాష్ట్ర స్థాయి పుట్‌బాల్ పోటీలకు ఎంపిక జరగగా మొత్తం 18 మంది విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కోచ్ సంతోష్, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి పాఠశాలకు, గ్రామానికి, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు.



హాలియాలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

# కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలి

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

హాలియా, నవంబర్ 17: ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించాలని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై శుక్రవారం అనుముల మండలం మల్గిరెడ్డిగూడెం, హాలియా మున్సిపాలిటీకి చెందిన 30 కుటుంబాలు కాంగ్రెస్, బీజేపీకి రాజీనామా చేసి హాలియాలో ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే భగత్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

### బీఆర్ఎస్‌తోనే తండాల అభివృద్ధి

తిరుమలగిరి(సాగర్): బీఆర్ఎస్‌తోనే తండాల అభివృద్ధి అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం పెద్దబావితండా, చినబావితండా, శ్రీరాంపల్లి, అల్వాల, తెట్టెకుంట గ్రామాల్లో ఎమ్మెల్యే భగత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్‌ను మూడో సారి సీఎంని చేసి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. భగవాన్‌నాయక్, సూర్యాభాష్యనాయక్, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, పిడిగం నాగయ్య, పెద్దిరాజు, రమణరాజు, బాబురావునాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.